

# బర్త్‌డే గిఫ్ట్

పెనుగొండ బసవేశ్వర్

గోదావరి ఎక్స్‌ప్రెస్ వేగంగా హాయిగా వెళుతోంది నా జీవితంలాగే. ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో 2 బెర్తుల కూపేలో నేను, మా పాప ప్రత్యూష ఉన్నాము. మా మావయ్య కూతురు రాధ పెళ్లికి వైజాగ్ వెళ్ళినందుకు కాదుగానీ తిరిగి మా వరంగల్‌కు, నా మధూ దగ్గరకు వెళ్తున్నందుకు సంతోషంగా ఉంది. రాత్రి ఎనిమిది గంటల వరకు ప్రత్యూష కిటికీలోంచి అవీ ఇవీ చూస్తూ అడ్డమయిన ప్రశ్నలన్నీ వేస్తూ, కనబడినదల్లా కొనివ్వమని చంపింది. డాడీ ఎక్కడికెళ్లారు. మనతో ఎందుకు రాలేదు... అని అడిగిందే మళ్ళీ మళ్ళీ అడిగి ప్రాణాలు తోడేసింది. దానిక్కూడా మధు అంటేనే ఎక్కువ ఇష్టం... నాలాగే.

మధుని విడిచి ఒంటరిగా ఎక్కడికీ ఎప్పుడూ వెళ్లని నేను...

మొదటిసారిగా ఒంటరిగా ఫీల్ అవుతున్నాను. వాడు లేని లోటు ప్రతీక్షణం తెలుస్తోంది. పెళ్లిలో కూడా సరదాగా ఉండలేకపోవటం అందరూ గమనించారు. ఇంకోసారి వాడు రాకుండా ఎక్కడకీ వెళ్లద్దని

మనసులో గట్టిగా అనుకున్నాను. నేను లేకుండా మధు పరిస్థితి కూడా అంతే అని నాకు తెలుసు.

నాపేరు అనిత. కాని వాడు మాత్రం హనీ, జానీ, జాంపండు, బంగారం, ఒరేయ్ కన్నా... మరీ ప్రేమ ఎక్కువయితే ఏంటే అని వాడి నోటికొచ్చిన పేర్లన్నీ పెట్టి పిలుస్తుంటాడు. నేను మాత్రం ఒరేయ్ మధూ అని, కోపమొస్తే ఏయ్ మొద్దు అని... ప్రేమగా స్టుపిడ్ అని పిలుస్తాను.. మత్తుగా. ఆ పిలుపుకు పక్కనున్నా సరే, పది ఊళ్ళ అవతల ఉన్నా సరే వెంటనే నా ముందుకు ఫోన్‌లో అయినా రావాల్సిందే. ఇది వాడి మీద నా పెత్తనం కాదు.. మా ఇద్దరి మధ్య విరబూసిన అరమరికలు లేని ప్రేమ మాత్రమే.

మా రెండు మనసులని, తనువులని, జీవితాలని ఒక్కటి చేసిన మా ప్రేమకు ఐదేళ్ళు నిండుతున్నాయి. వాడి తీయని మాటల్లో, చిలిపి చేతల్లో, వెచ్చని కౌగిట్లో, కమ్మని కవితల్లో కరిగిపోయే ఈ శరీరానికి నేటితో 25 నిండుతున్నాయి. ప్రతీ నా

> అయ్యా బాబోయ్... ఏయ్- నేనింకా బట్టలు కట్టుకోలేదని నీకెలా తెల్సురా... ఇడియట్ సిగ్గులేదూ అలా చెప్పటానికి''
> ''అందమంతా అంత చిన్న టవల్‌లో దాచలేక ఆరబోసుకున్న నీకుండాలిగానీ...నాకెందుకు సిగ్గు...

పుట్టినరోజుకు, అర్థరాత్రి పన్నెండు దాటగానే అందరికన్నా ముందు విషెస్ చెప్పి నన్ను మురిపించి, ప్రత్యేక రీతిలో నను మైమరిపించే నా మధు ఈ ఒక్కసారి లేడనుకుంటే మనసు బాధగా వుంది. ప్చ్... అయినా చేసేది లేక నిద్దరరాక కిటికీ పక్కన చేరాను. చీకటిని చీల్చేస్తూ పరుచుకున్న చిక్కటి వెన్నెల చెట్లపై, కొండలపై పిండి ఆరబోసినట్లు తెల్లగా మెరిసిపోతోంది. రైలు ముందుకు వెళుతుంటే వెనక్కు తొలగుతున్న చెట్లు, కొండలు అందమయిన నా అయిదేళ్ల గత జీవితపు జ్ఞాపకాలుగా తోస్తున్నాయి. ఆకాశంలోని చుక్కల్లోని చంద్రుడు మాత్రం నా స్టుపిడ్‌లా 'ఏయ్ హనీ... నేనెప్పుడూ నీ వెంటేనే' అంటూ నాతోపాటు వేగంగా మబ్బుల్ని దాటుకుంటూ వచ్చేస్తున్నాడు. నా జీవితాన్ని తన ప్రేమతో వేయి వెలుగుల వెన్నెలగా మార్చిన నా మధుని ఆ చందమామలో చూస్తుంటే, కన్నుగీటినట్లనిపించి సిగ్గుముంచుకొచ్చింది. కళ్లు మూసుకుంటే కిటికీలోంచి చల్లగా వీస్తూ హాయిగా నా మేనిని తాకుతున్న గాలి నన్ను గతంలోకి లాక్కెళ్ళింది.

★★★

మధు పరిచయం గమ్మత్తుగా జరిగింది. డిగ్రీ ఫైనలియర్ ఎగ్జామ్స్‌కని ఒక రోజు నా సన్నీమీద బయలుదేరి వెళ్తుంటే మధ్యలో బండి ట్రబుల్ ఇచ్చింది. ఎంత ట్రై చేసినా స్టార్ట్ అవటం లేదు. ఏం చేయాలో తోచటం లేదు. పైగా ట్రాఫిక్ ఉందని ఆ రోడ్‌లో ఆ ఉదయం ఎనిమిదింటికి ఎవరూ కనబడటం లేదు. ఇంతలో మధు స్కూటర్ వచ్చి నా పక్కన ఆగింది. తనని చూడడం అదే ఫస్ట్‌టైమ్. నేనేమీ అనకుండానే, అడక్కుండానే 'అదక్కడ వదిలెయ్యండి... రండి నేను డ్రాప్ చేస్తాను. మీరు ఎగ్జామ్ రాసొచ్చేలోగా రిపేర్ చేయించి పెడతాను' అని చెప్పి సీరియస్‌గా బండి స్టార్ట్ చేసాడు. అసలతనెవరు? అంత ధైర్యంగా రమ్మంటున్నాడేంటి అని ఒక క్షణమనిపించినా ఒకవైపు ఎగ్జామ్‌కి టైమ్ అవుతోంది. పైగా మొహం చూస్తే మంచివాడి లాగే తోచి ఎక్కికూచున్నా. కాలేజ్ దగ్గర దించి ''ఏం టెన్షన్ పెట్టుకోకండి, మీరు తప్పకుండా బాగా రాస్తారు. ఆల్ ద బెస్ట్'' చెప్పి వెళ్ళిపోయాడు. మలుపు తిరిగేంతవరకు అలా తనని చూస్తుండిపోయా ఆశ్చర్యమేసింది. ఏమిటితను నా గురించి అంతా తెలిసినట్లుగానే ఇంత నమ్మకంగా చెప్తున్నాడు? అదే నాన్నయితే నా గురించి నా చదువు గురించి ఏమీ పట్టించుకోరు. నడిచినన్నాళ్ళూ కుంటుతూ, మూల్గి చివరకు మూతపడిన అజాంజాహీ మిల్‌నుండి వీఆర్ఎస్ తీస్కుని గత కొన్నేళ్లుగా ఏ పనీ లేక ఇంట్లోనే ఉంటున్నారు నాన్న. అమ్మ చిన్నప్పుడే పోయింది.

ఎగ్జామ్ నిజంగానే బాగారాసి బైటికొచ్చేసరికి అబ్బాయిగారు రెడీగా ఉన్నారు- '' ఎలా రాసారు ఎగ్జామ్?'' అడిగాడు.

''పెన్‌తో రాసాను' అనుకోకుండానే చిలిపిగా, చనువుగా జవాబిచ్చాను. ఏమనుకున్నాడో ఏమోగానీ పైకి మాత్రం నవ్వుతూ గుడ్‌జోక్ అన్నాడు. మధ్యలో జ్యూస్ సెంటర్ దగ్గర ఆపి రెండు ఫైనాపిల్ చెప్పాడు. అలసిన తనువుకు దాహంగొన్న నోటికి హాయిగా అనిపించింది. అప్పుడడిగాను తనగురించి. వాళ్లు ఉండేది మా యింటికి దగ్గరలో మా కాలనీలోనే. 6 నెలలకిందటే ట్రాన్స్‌ఫర్ అయ్యి వరంగల్ వచ్చారట. రైల్వేలో బుకింగ్ క్లర్క్‌గా పని చేస్తున్నాడు. మర్యాదగా ఉంటుందని, ఇంటిదాకా రమ్మన్నాను. మళ్లెప్పుడయినా అని అనకుండా వచ్చేశాడు. ఇక అప్పటినుండి మొదట్లో ఏదో ఒక వంకతో మా యింటికి వచ్చేవాడు. తను రావటం నాక్కూడా తెలియకుండానే ఇష్టమయ్యాక నా కోసమే వస్తున్నానని చెప్పి మరీ వచ్చేవాడు. ఎప్పుడూ ఆక్టివ్‌గా ఉంటూ హాయిగా నవ్వుతూ, నవ్విస్తూ కబుర్లు చెప్పే మధు వస్తే టైమే తెలిసేది కాదు. ఇద్దరి మధ్యా చిగురించిన స్నేహం, క్రమక్రమంగా ప్రేమగా మారింది. ఆరు నెలలు గడిచేసరికి ఒకరిని విడిచి మరొకరం ఉండలేని స్థితికి వచ్చాం. రోజూ డ్యూటీకి వెళ్లేముందు, వెళ్లి వచ్చాక నాకు ఫోన్ చేసిగాని వాడే పనిచేసేవాడు కాదు. ప్రతిరోజు ఫోన్‌లో ముద్దు ఇవ్వందే వెళ్లేవాడు కాదు. అలాగే ఓ రోజు ఫోన్ చేసాడు. ఉదయం

''హాయ్ జానీ ... ఏం చేస్తున్నావోయ్;''

''ఆఁ... ఇప్పుడే స్నానం చేశాను... ఇంకా డ్యూటీకి వెళ్లలేదా?''

''స్నానం చేసావుగానీ అలా టవల్ చుట్టుకుని ఎంతసేపుంటావ్... రాణీ....''

''అయ్యబాబోయ్... ఏయ్- నేనింకా బట్టలు కట్టుకోలేదని నీకెలా తెల్సురా... ఇడియట్ సిగ్గులేదూ అలా చెప్పటానికి''

''అందమంతా అంత చిన్న టవల్‌లో దాచలేక ఆరబోసుకున్న నీకుండాలిగానీ... నాకెందుకు సిగ్గు...''

''ఇంక చాల్లేగానీ ఫోన్ పెట్టేయ్''

''ఏయ్ మరి నా ముద్దు?''

''అబ్బా... చంపుతావు ఒకరోజు ఇవ్వకపోతే వెళ్లవుకదా... ఇదిగో మ్చ్.... మ్చ్.... అందాయా?''

''ఏయ్ ఇప్పుడే స్నానం చేసిన నువ్వు మంచులో తడిసి మల్లెపువ్వులా తెగ ముద్దొచ్చేస్తున్నావురా... నాకివాళ ముద్దు ఫోన్‌లో కాదు.. డైరెక్టుగా కావాలి'' కుండబద్దలు కొట్టినట్టుగానే చెప్పాడు.

''ఊహుఁ... ఆ పప్పులేం ఉడకవు.. అవన్నీ పెళ్లయ్యాకే'' కష్టంగానే చెప్పాను.

''అవన్నీ నాకు తెలీదు ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలకొస్తా... నిన్ను ముద్దుపెట్టుకోకుండా మాత్రం తిరిగిరాను... చూస్తుండు'' అని పెట్టేసాడు.

ఇక నాకు అప్పటినుండే టెన్షన్ మొదలయింది. వాడు అన్నంతపనీ చేసే మొండిరకం.

ఒక వైపు టెన్షన్ పడుతూనే వాడొచ్చినపుడు ఏ చీర కట్టుకోవాలా అని ఆలోచిస్తున్నా. వాడెపుడూ అంటుంటాడు నేను చీరకడితే చీరకే అందమొస్తుందని... అఫ్‌కోర్స్ మా కాలనీలో కూడా చాలా మంది ''షోరూములో బొమ్మకి షోకు చేసినట్లుంటుందని చెప్తారుగానీ మావాడింక ఓ అడుగు ముందుకేసి ప్రతీ చీరకూడా ఒక్కసారయినా పాలరాతి శిల్పం లాంటి నా ఒంటిని చుట్టేసి ధన్యమవ్వాలని కోరుకుంటుందట. ఏంటో అంత పిచ్చి వాడికి.

★★★

వాడొచ్చే వేళకు వాడికిష్టమయిన పింక్‌చీర, బ్లాక్ బ్లౌజ్ వేస్కుని ఫ్రెష్‌గా ఉన్నా. రెండున్నర అవుతోంది. గుండెల్లో దడ... నా గుండెచప్పుడు నాకే విన్పించేంత టెన్షన్. బయటి కెళ్లిన నాన్న ఇంకా రాలేదు. అద్దంలో చూస్కున్నా నా అందం నాకే భలేగా అనిపించింది. నేనందంగానే ఉంటానని తెలుసుగానీ వాడు పొగడ్డం ప్రారంభించాకే మరింతగా అనిపిస్తోంది. కనిపిస్తోంది. ఇప్పుడు నన్ను వాడు చూస్తే ఫ్లాటే... అనుకుంటే గర్వంగా ఉంది. అమ్మో ఎవరూ లేరని ముద్దుతో వదలకుండా ముందుకెళతాడా...? ఆ ఊహకే బుగ్గలు కెంపులయ్యాయి. వీడు ఇంతకీ నన్ను టెన్షన్ పెట్టటానికి చెప్పాడా.. అసలొస్తాడా? కొంపదీసి రాడా అని తర్జన భర్జన పడుతుంటే నాన్న వచ్చాడు. భయం కాస్త తగ్గి ఊపిరిపీల్చుకున్నా గానీ నాన్న ఇంకో అరగంట తర్వాత వస్తే బావుండేది అనిపించింది. నాన్న భోంచేసి టివి చూస్తూ అలాగే నిద్రపోయారు. తినేసిన కంచాలు, గిన్నెలు తీసి కిచెన్‌లో పెట్టి వచ్చేసరికి.. హఁ... అమ్మో మధు. ఎదురుగా గుమ్మంలో నిల్చుని రాననుకున్నావా అన్నట్లుగా

ఫోజుపెట్టి చిలిపిగా కన్నుగొట్టాడు. నా గుండె ఒక్కక్షణం ఆగినట్లయింది. ఒక్కసారి కళ్లతోనే టాప్‌టు బాటమ్ నన్ను చూసేసి చుట్టేసి అదిరిందని సైగచేసాడు. మరి నా ముద్దు... మళ్ళీ సైగచేసాడు. ఎలా... నాన్న ఇక్కడే ఉన్నాడు అని అటు తిరిగి ఆయన్ని చూపిస్తుంటే.. మెల్లగా నా వెనక్కి వచ్చి వయ్యారంగా వంపుతిరిగిన నా నాజూకు నడుమును వాడి రెండు చేతుల్లో అంతకంటే నాజూకుగా అంటీ అంటనట్లుగా పట్టుకుని నన్ను మెల్లగా వెనక్కి లాక్కుని పక్క రూమ్‌లోకి తీసుకెళ్లాడు. మొదటిసారిగా తెలిసొచ్చిన వాడి స్పర్శకు నా తనువులో అణువణువూ పులకించి పూనకం వచ్చినంత పనైంది. అరుస్తానేమో... అనిపించింది.. కానీ ఏదో మంత్రం వేసినట్లుగా మౌనంగా వాడి ననుసరించాను. నన్ను గోడకు నిలుచోబెట్టి నాకు ఎదురుగా అతి దగ్గరగా వచ్చాడు.. .. పెరుగుతున్న టెన్షన్‌కు సూచికగా ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఎక్కువయి

**వాడింతగా అడిగిన ఆ ముద్దు ఎక్కడ పెడతాడా అని కళ్లు మూసుకుని పెదాలు అదిరిపడు తుండగా ఎదురుచూసాను. వాడు చకచకా ఇష్టం వచ్చిన చోటల్లా ముద్దులతో ముంచెత్తాడు. ఒక్క ముద్దు అడిగి ముద్దుల వర్షం కురిపిస్తుంటే అడ్డు చెప్పటానికి నోరే కాదు మనసూ రాలేదు.**

ఎగిసిపడుతున్న నా ఎదసంపద వాడి ఛాతీని తగిలీ తగలక కొత్త వింతైన ఆరాటాన్ని పెంచుతోంది. వాడింతగా అడిగిన ఆ ముద్దు ఎక్కడ పెడతాడా అని కళ్లు మూసుకుని పెదాలు అదిరిపడుతుండగా ఎదురుచూసాను. వాడు చకచకా ఇష్టం వచ్చిన చోటల్లా ముద్దులతో ముంచెత్తాడు. ఒక్క ముద్దు అడిగి ముద్దుల వర్షం కురిపిస్తుంటే అడ్డు చెప్పటానికి నోరే కాదు మనసూ రాలేదు. నాన్న కదిలినట్లనిపించి బై చెప్పి టక్కున వెళ్లిపోయాడు. తొలిస్పర్శ, తొలిముద్దు తాలూకు తీయని అనుభవపు షాకు నుండి తేరుకోకముందే ఫోన్ మోగింది. వాడె. ''హాయ్ హనీ... థ్యాంక్యూ వెరీమచ్‌రా''

''అబ్బ ఏంటి మధూ ఇలా చేసావు... నాకు సిగ్గేస్తోందిరా''

''అదిగో సిగ్గేస్తుందంటూనే రా అంటే నచ్చినట్లేగా మరి మళ్లీ రానా?''

''ఛీ... పో సరేగానీ ఏంట్రా ఒక్కముద్దుకు పర్మిషన్ ఇస్తే... ఎన్ని ఇచ్చావురా?''

''చెప్పనా జానీ... నున్నని నీ నుదుటిపై నునులేత ముద్దు

మూసిన కనురెప్పలపై మురిపాల ముద్దు

ముక్కుకున్న ముక్కెరపై ముత్యమంత ముద్దు

సిగ్గులొలుకు బుగ్గలపై సిరులొలికే ముద్దు

తేనెలూరు పెదాలపై తీయనైన ముద్దు...''

''ఏయ్ ఇంక అక్కడే ఆగు... ఇంకేం చెప్పకు... నాకు సిగ్గేస్తోంది... ఇంకోసారి ఇలా చేసావో చూడు ఏం చేస్తానో నిన్ను'' దొంగ కోపం నటించా ననుకున్నాను.

''ఆc ఏం చేయకు నేనిచ్చిన ముద్దులన్నీ నాకు తిరిగి ఇచ్చేద్దువు గానిలే... సరేనా''

''ఛీ.... పో నీతో ఏం మాట్లాడినా కష్టమేరా... అందులోంచి ఇంకేదో అర్థం తీస్తావు''

''పోనీ మాట్లాడకు గానీ ఆటాడు తావా''

''ఏం ఆట''

''వయసులో ఉన్న మనలాంటి ప్రేమికులకు అన్నిటికంటే బెస్ట్... ఆట అమ్మానాన్న ఆట''

''యూ స్టుపిడ్ స్టుపిడ్'' ఫోన్ కట్‌చేసి నవ్వుతూ ఉండిపోయాను. ముద్దు ముద్దుగా ముద్దులివ్వటమే కాదు. ఆ ముద్దుల్ని మళ్లీ ముద్దొచ్చే కవితలాగా ఎంతబాగా చెప్పాడు? వీడిలో ఈ టాలెంట్ కూడా ఉందా అనుకున్నాను. పెళ్లికి ముందు ఇవన్నీ తప్పని ఇద్దరమూ అనుకున్నా వాడొస్తే చాలు ... వాడు దూరంగా కూచోవటం 2 నిమిషాలు భరించలేక పోయేదాన్ని. డిగ్రీ కూడా అయి పోవటంతో... ఈ ప్రేమలో పడి చదువు మీద శ్రద్ధ తగ్గింది. ఇక వీలున్నప్పుడల్లా ఫ్రెండ్స్‌తో అని చెప్పి భద్రకాళి చెరువు గట్టుపై వాడి ఒళ్లో, కౌగిట్లో ఎన్ని గంటలు గంటలు కబుర్లాడుకునే వాళ్లమో. ఎంత ఏకాంతమున్నా ముద్దు దాటి మాత్రం ముందుకెళ్లని నా మధు నాకు మరీ మరీ నచ్చాడు. నా మొహంలోకి చూస్తూ బుగ్గల్ని ఊరికే ముద్దాడుతున్న ముంగురులని ఈర్ష్యగా సవరిస్తూ.. ప్రేమగా దగ్గరకు తీసుకుని కబుర్లు, అప్పటి కప్పుడు నా అందాన్ని వర్ణిస్తూ బోలెడన్ని కవితలు చెప్పే వాడు.


''ఏయ్ మధూ... నన్నెపుడూ ప్రేమగా పువ్వుల్లో పెట్టి చూస్కుంటావా?'' అడిగాను.

''ఊహుc.... పూలు తాకి తేనే కందిపోయే సుకుమారీ...



## హృషితా నిరాశ

'అశోక' సినిమాలో లేత అందాలను కొంచెంగా ఆరబోసిన హృషితాభట్‌కి ఇంకా కాలం కలసిరావడం లేదు. లిరిల్ యాడ్‌లో పేరు తెచ్చుకున్న ఈ అమ్మాయి షరారత్‌లో అభిషేక్‌తోనూ, అశోకాలో షారూక్‌తోనూ నటించింది. అవి పెద్దగా ఆడలేదు. ఇప్పుడు తాజాగా చరస్‌లో నటించింది. ఆ సినిమా కూడా నిరాశపరిచింది. చివరగా సుభాష్‌ఘాయ్ సినిమాపై హృషితా ఆశలు పెట్టుకుంది.



నువ్వు కొలువున్న ఈ గుండె మరీ మెత్తనైనదిరా.... అందుకే నిన్నెపుడూ ఈ గుండెల్లో పెట్టి చూస్కుంటానురా''

ఆ మాటలకు నా కళ్లలో నీళ్లు తిరిగాయి. పుట్టి బుద్దెరిగాక ఇంత ప్రేమను ఎవరినుండీ పొందని నన్ను వాడి ఆప్యాయత, అనురాగం ఉక్కిరిబిక్కిరి చేసేవి. అందుకేనేమో మా ప్రేమ ముదిరి పెళ్లిగా మారటానికి ఎంతో కాలం పట్టలేదు.

పెళ్లయ్యాక హనీమూన్‌తో ఆనందంగా ప్రారంభమయిన నా జీవితం... నా మధు సహచర్యంలో సాన్నిహిత్యంలో... ప్రేమలో, ఆప్యాయతలో సరస శృంగారంలో మరింత ఆనంద కరమయింది. డ్యూటీనుండి వచ్చాడంటే చాలు ఇక నావెంటే వాడి లోకం. వంటింట్లో పనిచేస్తుంటే వెనకనుండి నడుము పట్టుకుని కబుర్లు చెప్తాడు. ఇల్లు ఊడుస్తుంటే..... అబ్బా అంటూ వాడి చేతులు వెనక దరువేయాల్సిందే. ఎంత చుట్టాలొచ్చిన సందర్భమయినా, వాడి పక్కన నేను పడుకోనిదే వాడు నిద్రపోడు. ఎందుకురా నేనంటే అంత పిచ్చి మరీ అంత అందంగా ఉన్నానా అంటే ''ప్రపంచంలో అందరికంటే అందగత్తెవి కాకపోవచ్చు... అయినా అందం అంటే ఇదీ... ఇంత అని ఎవరూ లెక్కలు వేసి చెప్పలేరు... అయినా ఆరాధనకి, ప్రేమకి మనసు ముఖ్యంరా. నా మనసునిండా..... కాదు మనసుతో పాటు తనువులోని అణువణువునా నువ్వే ఉన్నావు.... అందుకే ఈ భూమండలంలోని అందరిలో నాకు నువ్వంటే.... నీ నవ్వంటే.... నీ లవ్వంటేనే ఇష్టం'' చెప్పాడు వాడు. నిజంగా ఒక మనిషిని ఇంకో మనిషి ఇంతగా ఇష్టపడటం, ప్రేమగా చూస్కోవటం నా మధు దగ్గరే ఎవరయినా నేర్చుకోవాలి.

హనీమూన్‌కి వెళ్లేప్పుడు ఫస్ట్‌క్లాస్ కూపేలో ఎంచక్కా ఏకాంతంగా.... అన్నీ మరిచిపోయి కౌగిట్లో కరిగిపోతూ కబుర్లు చెప్పుకుంటూ... సరసాలాడుకుంటూ... శృంగారంలో తేలియాడుతూ ప్రయాణించాలన్న వాడి కోరిక నెరవేరలేదు. స్లీపర్ క్లాసే దొరికింది. వాడు చాలా డిసప్పాయింట్ అయ్యాడు.

తరువాత కొంతకాలానికే ప్రెగ్నెన్సీ, పురుడు ఆ తరువాత ప్రత్యూష చిన్నదవటంతో మళ్లీ ఎటూ వెళ్లలేకపోయాం. పైగా ఈ రైల్వే జాబ్ పుణ్యమాని ఓ వారంరోజులు లీవ్ దొరికి చచ్చేదికాదు. మధు చెప్పేవాడు ''మేం రైల్వే జాబ్ ట్రైనింగ్‌లో చేరినరోజే చెప్పారు. మీకు ఫ్రీగా తిరిగేందుకు పాస్‌లిస్తాంగానీ లీవ్‌లు మాత్రం దొరకవు'' అని అందుకేగా ఈ ఒంటరి ప్రయాణం.

గోదావరి ఖమ్మంలో ఆగటంతో అనౌన్స్‌మెంట్ శబ్దానికి అందమయిన జ్ఞాపకాల ఊయలనుండి ఉలిక్కిపడి లేచాను. టైమ్ చూస్తే అర్ధరాత్రి పన్నెండుదాటి కాసేపయింది. నా పుట్టిన రోజు మొదలయింది. మొట్ట మొదటగా విష్‌చేసే నా మధు ఏడీ... కనీసం ఫోన్ చేసేందుకు కూడా వీలు లేదాయే....ప్చ్... కొందరు పాసింజర్లు దిగటం.... ఎక్కటం శబ్దం తెలుస్తోంది. రైలు మళ్లీ కదిలింది. ఎవరో డోర్ కొడుతున్నారు. ఎవరై ఉంటారబ్బా? టిటిఇనా?

వెళ్లి కూపె డోర్ పక్కకు తోసాను.... నా కళ్లను నేనే నమ్మలేకపోయాను. ఎదురుగా నా కలల పంట... నా ప్రియనేస్తం.... నా స్టుపిడ్... కలా... నిజమా అని అనుకునేంతలోనే డోర్ లాక్ చేసి నన్ను అమాంతం ఎత్తుకుని గిరగిరా తిప్పుతూ హేపీ బర్త్‌డే టు మై హనీ... మెనీ రిటర్న్స్ ఆఫ్ ది డే నా మెరుపుతీగ అంటూ ముద్దుల్లో ముంచెత్తాడు. పాప ప్రత్యూష గాఢంగా నిద్రపోతున్నది.

'' ఏయ్ మధూ... ఏంట్రా ఈ బ్యూటిఫుల్ సర్‌ప్రైజ్? నా మనసును ఎన్నిసార్లు గెల్చుకుంటావురా స్టుపిడ్ అంటూ వాడి గుండెల మీద దబదబా బాదాను. ''బికాజ్ ఐలవ్‌యూ మై స్వీట్‌హార్ట్' అని చేతులు చాచాడు. వాడి కౌగిట్లో గువ్వలా ఒదిగిపోయాను. నేను వాడి కౌగిట్లోకొచ్చాక వాడు మామూలుగా ఉండలేడని గడిచిన నాలుగేళ్లలో ప్రతిరోజూ... ఆ మాటకొస్తే ప్రతిపూట ఋజువయింది. మరిప్పుడిక వేరుగా ఉండదని నా మేని ఒంపుసొంపుల మలుపుల్ని మత్తుగా నలుపుతున్న వాడి చేతులే చెబుతున్నాయి. పగ్గాలు తెంపుకోవాలనుకుంటున్న పై ఎద పరువాలు పైటను పక్కను తోసేసాయి.

'ఇది నా బర్త్‌డే గిఫ్ట్' అంటూ పెదాలపై ముద్దు పెట్టుకున్నాడు.

★

## మగాళ్లని నమ్మను

ఒకప్పుడు అందాలు గుబాళించే శిల్పాకి ప్రస్తుతం అవకాశాలే లేవు. బరువెక్కిపోవడంతో నిర్మాతలు ఆమె జోలికి రావడం మానుకున్నారు. ఈ ప్రమాదాన్ని గుర్తించి మళ్లీ స్లిమ్‌గా మారే ప్రయత్నాలు చేస్తూ వుంది. అయినా వేషాలివ్వడానికి నిర్మాతలకు ధైర్యం చాలడం లేదు. దాంతో ఏం చేయాలో తెలియక చెల్లెలు షమితకి సలహాలివ్వడం మొదలుపెట్టింది. షమితకి కూడా అదృష్టం కలిసిరావడం లేదు. కొంతకాలం అక్షయ్ కుమార్, సందీప్ చౌతాతో ప్రేమ వ్యవహారం నడిపిన తరువాత మగాళ్ల మీదే తనకి నమ్మకం పోయిందంటోంది శిల్పా.